విశాలాంధ్ర అనంతపురం

www.visalaandhra.com

కర్నూలు, శుక్రవారం 16, ఆగస్టు 2024

సమర యోధులు త్యాగఫలమే మనకు స్వాతంత్ర్య ఫలాలు

- జిల్లాలో అన్నా క్యాంటీన్లు ప్రారంభం
- వ్యవసాయానికి 9 గంటల విద్యుత్ సరఫరా...
- పాత ఇసుక విధానం రద్దు

మంత్రి పయ్యావుల కేశవ్

విశాలాంధ్ర, అనంతపురం: సమర యోధుల పోరాట బలం అమరవీరుల త్యాగ ఫలమే మన స్వాతంత్రమని భారతావని సంకెళ్ళను తెంచుకొని నేటికీ 78వ సంవత్సరంలో అడుగు పెడుతున్న శుభవేళ ప్రజలందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలను రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలియజేశారు. స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో గురువారం 78వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొని మంత్రి జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా ఎస్పీ కేవీ మురళీ కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... అతి తక్కువ ధరకే నిరుపేదలకు నాణ్యమైన భోజన సదుపాయం జిల్లాలో అన్న క్యాంటీన్ ద్వారా కల్పించేందుకు చర్యలు తీసుకుంటు న్నామన్నారు. జిల్లాలో ఉన్న రెండు లక్షల 12 వేల 452 వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు ప్రతిరోజు 9 గంటల పాటు విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. ప్రజలకు భారంగా మారిన పాత ఇసుక విధానాన్ని రద్దుచేసి ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు. 2024-25 లో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటివరకు 2 వేల 707 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు అనుసం ధానం ద్వారా 224 కోట్ల 18 లక్షల రుణాలు మంజూరు చేశామన్నారు. స్త్రీ నిధి పథకం కింద స్వయం సహాయక సభ్యులకు 37 కోట్ల 32 లక్షల రుణాలు అందించామన్నారు. చంద్రన్న బీమా కింద 5 లక్షల 93 వేల 415 కుటుంబాలు నమోదు అయ్యాయి అన్నారు. షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల, వెనుక బడిన తరగతుల వారి సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మహిళా శిశు సంక్షేమంలో భాగంగా 2 వేల 302 అంగన్వాడి కేంద్రాల్లో ఈ ఏడాది జూలై నాటికి 49 కోట్ల 21 లక్షల తో ఒక లక్ష 78 వేల 954 మందికి పౌష్టికాహారాన్ని అందించామ న్నారు. పీఎం కిసాన్ పథకం కింద 2024-25 వ ఏడాది మొదటి విడతగా జిల్లాలో 2 లక్షల రెండు లక్షల 77 వేల రైతు కుటుంబాలకు 555 కోట్ల 89 లక్షలను వారి ఖాతాలో జమ చేశామన్నారు.

పోరాట యోధుడు కామ్రేడ్ పెద్దకోట్ల నారాయణస్వామి

సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్

విశాలాంధ్ర, యాడికి : మండల కేంద్రంలోని నారాయణస్వామి కాలనీ లో 78వ స్వాతంత్ర దినోత్సవం , కామ్రేడ్ పెద్దకోట్ల నారాయణస్వామి 34వ వర్ధంతి సందర్భంగా సిపిఐ పార్టీ నాయకులతో పాటు వివిధ రాజకీయ నాయకులు హాజరై గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనం గా నివాళులర్పించారు. అనంతరం నారా యణ స్వామి కాలనీలో ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథులుగా సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్, సిపిఐ సీనియర్ నాయకులు వీ.కే.ప్రదీప్‌రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు పేరం నాగిరెడ్డి తెలుగుదేశం సీనియర్ నాయకులు చవ్వా గోపాల్ రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కేశవరెడ్డి, సిపిఐ తాడపత్రి నియోజకవర్గ కార్యదర్శి రంగయ్య, సిపిఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, నీలూరి లక్ష్మయ్య, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకట రాముడు యాదవ్ రైతు సంఘం నియోజకవర్గ నాయకులు శ్రీరాములు, ఓబిరెడ్డి, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు జూటూరు అబ్దుల్ రజాక్, సిపిఎం మండల కార్యదర్శి బషీర్ అహ్మద్, జనసేన మండల కన్వీనర్ కోడి సునీల్ కుమార్ హాజరయ్యారు. సభకు సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్ రఫీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ కామ్రేడ్ నారాయణ స్వామి సాధారణ చేనేత కుటుంబంలో జన్మించి సిపిఐ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని నిరుపేద బడుగు బలహీన వర్గాలు, రైతుల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారన్నారు. వీ.కే. ఆది నారాయణరెడ్డి, పి.వెంగమ నాయుడు, పుల్లారెడ్డి, అశ్వర్థ నారాయణ రెడ్డి లతో కలసి ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేశారని తెలిపారు. కాంగ్రెస్, ముస్లిం లీగ్ పార్టీలు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా వేలాది మంది త్యాగాల పోరాటాల ఫలితమే స్వేచ్ఛ స్వాతంత్రం అన్నారు. 750 మంది రైతులను పొట్టన పెట్టుకున్న ఈ ప్రభుత్వాన్ని మెడలు వంచాలన్నారు.

దేశ భవిష్యత్తు నేటి విద్యార్థులదే : ఎమ్మెల్యే సునీత

విశాలాంధ్ర-రాప్తాడు(రామగిరి): దేశ రేపటి భవిష్యత్తు నేటి విద్యార్థులదేనని ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. రామగిరి మండలం నసనకోట సమీపంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆసక్తిగా తిలకించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానీయులు ప్రాణ త్యాగాలు చేశారని.. గుర్తు చేశారు.

ఏఐటీయూసీ జాతీయ సమ్మేళనాలను జయప్రదం చేయాలి..

విశాలాంధ్ర బ్యూరో, అనంతపురం: సెప్టెంబర్ 1నుండి 3వరకు విశాఖ పట్నంలో జరిగే ఏఐటీయూసీ జాతీయ సమ్మేళనాన్ని విజయ వంతం చేయడానికి దేశంలోని అసంఘటిత కార్మికులు ఏకం కావాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి పిలుపు నిచ్చారు. గురువారం గుంతకల్లు సిపిఐ కార్యాలయంలో ఏఐటియుసి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. రాజారెడ్డి మాట్లాడుతూ దేశంలో అసంఘటిత కార్మికుల సంఖ్య దినదినానికి పెరుగుతోందని, ఇందుకు లాభాల్లోవున్న ప్రభుత్వ పరిశ్రమలను ప్రభుత్వ పెద్దల అనుచరులకు ధారా దత్తం చేయడమే కారణమని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్రీశైలం రాజేష్ గౌడ్,జిల్లా సహాయ కార్యదర్శులు రాజు, జి.చిరంజీవి,పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు సురేష్,ఈశ్వరయ్య, ఏఐటీయూసీ నాయకులు మల్లయ్య, చిదంబరం, వాసు, కార్తీక్,శివ, రామాంజనేయులు పాల్గొన్నారు.

జీ తెలుగులో మెగా ఈవెంట్ 'శ్రావణలక్ష్మి' ప్రేమలు

విశాలాంధ్ర/అనంతపురం: శ్రావణమాసం ప్రత్యేకంగా ఆదోని వేదికగా నిర్వహించిన జీ తెలుగు మెగా ఈవెంట్ 'శ్రావణలక్ష్మి'ని ఆగస్ట్ 18వ తేది మధ్యాహ్నం 12 గంటలకు ప్రసారం చేయనుందనీ సంస్థ ప్రతినిదులు ఒక ప్రకటనలో తెలిపారు. సరికొత్త సినిమాలతో అలరించే జీ తెలుగు ఈ వారం మరో సూపర్ హిట్ సినిమా ప్రేమలుని వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా అందించేందుకు సిద్ధమైందన్నారు. నస్లెన్ కె గఫూర్, మమితా బైజు నటించిన ప్రేమలు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ ఆగస్టు 18 సాయంత్రం 5:30 గంటలకు జీ తెలుగులో ప్రసారమవుతుం దన్నారు. జీ తెలుగు ఇటీవల ఆదోనిలో ప్రముఖ నటీనటులతో శ్రావణమాసం ప్రత్యేక కార్యక్రమం 'శ్రావణలక్ష్మి' మెగా ఈవెంట్ని నిర్వహించి వీక్షకులకు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందించిందన్నారు. జీ తెలుగు ప్రేక్షకులను మెప్పిస్తూ విజయవంతంగా కొనసాగుతున్న జాబిల్లికోసం ఆకాశమల్లే, మా అన్నయ్య సీరియల్స్ నటీనటులు ఈ వేదికపై నుంచి తమ అభిమానులతో సంభాషించి వారి సంతోషంలో పాలుపంచుకున్నారన్నారు.

ఆకట్టుకున్న శకటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, స్టాల్స్

విశాలాంధ్ర, అనంతపురం: పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన 78వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు . శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ జాతీయ పతాకావిష్కరణ చేసి, జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం పెరేడ్ వీక్షణ చేసి, సాయుధ దళాల నుంచి మంత్రి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధుల కుటుంభ సభ్యులకు మంత్రి సన్మానం చేశారు. జాతీయత ఉట్టిపడేలా నిర్వహించిన శకటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఏర్పాటు చేసిన స్టాల్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయి పోలీస్ హెడ్ క్వార్టర్స్, రక్షక ప్రీ ప్రైమరీ పాఠశాల స్కూల్ కు చెందిన 36 మంది విద్యార్థులు నిర్వహించిన దేశ్ కి రంగీలా పాట ఆకట్టుకుంది. బుక్కరాయసముద్రం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులు 90 మంది ఆరు నిమిషాల పాటు నిర్వహించిన పాడుదమా స్వేచ్ఛా గీతం.. ఎగరేయుధమా జాతి పతాకము., ఆత్మకూరు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులు 90మంది ఆరు నిమిషాల పాటు నిర్వహించిన మూడు రంగుల జెండా అనే పాట, అనంతపురం కెఎస్ఆర్ ప్రభుత్వ పాఠశాల చెందిన 130 మంది విద్యార్థినీ విద్యార్థులు ఒకే ఒక్క దేశం ఓంకారమై నినాదించింది., గొల్లపల్లి మౌంటోస్సరీ పాఠశాలకు చెందిన 350 మంది విద్యార్థినీ విద్యార్థులు జై హింద్ హింద్ ఇండియా., కూడేరు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంకు చెందిన 90 మంది బాలికలు భారత ఖండమే నా దేశం.. అంటూ చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆత్మకూరు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులు మరియు గొల్లపల్లి మౌంటోస్సరీ పాఠశాలకు విద్యార్థులు సంయుక్తంగా మొదటి స్థానంలో నిలిచారు, కూడేరు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం బాలికలు రెండవ స్థానంలో, అనంతపురం కెఎస్ఆర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మూడవ స్థానంలో నిలవగా, వారికి బహుమతులను మంత్రి అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థినీ విద్యార్థులకు అందరికీ మెమెంటోలను అందించారు. అంతకుముందు 15 మంది జిల్లా అధికారులు, 372 మంది జిల్లా, నియోజకవర్గ, మండల అధికారులకు ఉత్తమ అవార్డులను, 21 ప్రభుత్వ శాఖలకు 9001:2015 సర్టిఫికేట్ లను ఆర్డీఓలకు, ఆయా శాఖల జిల్లా అధికారులకు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అందించారు.

శకటాలలో వ్యవసాయ శాఖ శకటం మొదటి స్థానంలో నిలవగా, రెండవ స్థానంలో వైద్య, ఆరోగ్య శాఖ శకటం, మూడో స్థానంలో హౌసింగ్ శాఖ శకటాలు నిలిచి అవార్డులను గెలుచుకున్నాయి. స్టాల్స్‌లో ఐసిడిఎస్ మొదటి స్థానంలో, ఫిషరీస్ రెండవ స్థానంలో, ఏపీఎంఐపి మూడో స్థానంలో నిలిచాయి. చివరగా జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ,కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఎస్పీ కెవి.మురళీకృష్ణ, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, నగర పాలక సంస్థ మేయర్ వసీం, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, ఆర్డీఓలు వసంతబాబు, శ్రీనివాసులురెడ్డి, రాణిసుస్మిత, డిటిసి వీర్రాజు, జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి.తిమ్మప్ప, ఎస్డిసి శిరీష, డీపీఓ ప్రభాకర్ రావు, డీఆర్డీఏ పిడి ఓబులమ్మ, ఎస్డిసి ఆనంద్, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, సిపిఓ అశోక్ కుమార్, కలెక్టరేట్ ఏవో మారుతి, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి డీఎస్పీ ప్రతాప్ కుమార్, తహసిల్దార్ హరిప్రసాద్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న పోలీసు జాగిలాల విన్యాసాలు

విశాలాంధ్ర,అనంతపురం : స్థానిక పోలీసు పరేడ్ మైదానంలో గురు వారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పోలీసు జాగిలాల విన్యాసాలు ఆకట్టు కున్నాయి. పోలీసు జాగిలాలైన లియో, వాగా, షైనీ, విక్కీలు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికాయి. గౌరవ వందనం చేశాయి. విన్యాసాలులో భాగంగా... పేలుడు పదార్థాలు ఉంచిన బాక్సులను వెలికి తీశాయి. పెద్ద పెద్ద ప్రమాదాలను తప్పించడానికి ఈ నైపుణ్యం ఉపయోగపడుతుంది. అపరిచిత వ్యక్తులు ఇచ్చే ఆహారాలను పోలీసు జాగిలాలు స్వీకరించకుండా తిరస్కరించే విన్యాసం వీక్షకులను ఆకట్టుకుంది. పేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలను పసిగట్టడంలో గొప్ప పనితీరు కనబరిచాయి.

17న 'సరిగమప యూత్ ఐకాన్ ఆడిషన్స్

విశాలాంధ్ర,అనంతపురం : విజయవంతంగా 15 సీజన్లు పూర్తి చూసుకున్న జీ తెలుగు 'సరిగమప సీజన్ 16-ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్'ను ప్రారంభించడానికి సిద్ధమవుతోందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్లో విస్తృతంగా ఆడిషన్స్ నిర్వహిస్తోందన్నారు. జీ తెలుగు సరిగమప తదుపరి సీజన్ కోసం ప్రతిభను ప్రోత్సహిస్తూ మట్టిలోని మాణిక్యాలను వెలికితీసేందుకు ఈ శని, ఆదివారాల్లో మన నెల్లూరు, తిరుపతి, కర్నూల్‌లో ఆడిషన్లను నిర్వహిస్తోం దన్నారు. 15-30 సంవత్సరాల వయస్సుగల గాయనీగాయకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను నిరూపించు కోవచ్చన్నారు. సరిగమప సీజన్ 16 ఆడిషన్స్ ఉదయం 9:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతాయన్నారు. నెల్లూరులో ఆగస్ట్ 17న హెూటల్ యశ్ పార్క్, శోధన్ నగర్, ఆర్టీసీ బస్టాండ్ పక్కన, ఆగస్టు 18న తిరుపతిలోని రేస్ ఇన్స్టిట్యూట్, కల్యాణ్ జ్యుయెలరీ వెనుక, బాలాజీ కాలనీ, ఆగస్టు 19న కర్నూల్లోని సెయింట్ జోసెఫ్స్ డిగ్రీ కాలేజీ, సుంకేశుల రోడ్ నందు ఆడిషన్స్ జరగనున్నాయన్నారు. వివరాల కోసం 9154670067 నెంబర్పై సంప్రదించాలాన్నారు.

ఉత్తమ ఉద్యోగులకు ప్రతిభా అవార్డులు

విశాలాంధ్ర, ఉరవకొండ: ఉరవకొండ మండలంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గురువారం అనంతపురంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ , కలెక్టర్ వినోద్ కుమార్, ఉన్నత స్థాయి అధికారుల ఆధ్వర్యంలో అవార్డులను ప్రధానం చేశారు. ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారిలో అంజుమన్ సఫ్రీన్ డి ఈ ఆర్డబ్ల్యూఎస్, ఎం కావ్య రోడ్లు భవనాలు శాఖ ఏఈ, బి. రామ్మోహన్ ఎఎస్ డబ్ల్యూ ఓ, ధన శేఖర్ టైపిస్ట్ ఐసిడిఎస్, శ్రీవిద్య వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ఆమిద్యాల, సత్యనారాయణ వెలుగు ఏరియా కోఆర్డినేటర్, మహబూబ్ బాషా విలేజ్ సర్వేయర్ పెద్ద కౌకుంట్ల, జి. దివ్యభారతి ఎమ్మెల్ హెచ్‌పి కౌకుంట్ల పిహెచ్సి, శశిరేఖ స్టాఫ్ నర్స్ ఉరవకొండ సిహెచ్సి, నర్సింగ్ నాయక్ సబ్ స్టాఫ్ సిహెచ్సి ఉరవకొండ తలారి ప్రవీణ్ ఉత్తమ రైతు ఆమిద్యాల ఉన్నారు.

ఇల్లు, ఇంటి స్థలాలు కేటాయించాలి

విశాలాంధ్ర శింగనమల : బండమీదపల్లి గ్రామం రోడ్డు పక్కన ఉన్న ఇల్లు నేషనల్ హైవే 44 డి ఆరు వరసల రోడ్డు వస్తున్నందున ఇల్లు అన్నీ రోడ్డుకు పోయాయని, అయితే మరో ప్రాంతంలో ఇంటి స్థలాలు కేటా యించి ఇల్లు నిర్మిస్తామని చెప్పి ఇంతవరకు ఎవరూ పట్టించుకోలేదని న్యాయం చేయాలని ఎమ్మెల్యే బండారు శ్రావణికి గురువారం గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బండమీద పల్లి కాయల రమణ యాదవ్, నాగేంద్ర, లక్ష్మీదేవి, సన్నప్పయ్య, సత్యప్ప, రామకృష్ణ, రామాంజనేయులు, సావిత్రి, రామాంజనేయులు, నాగరాజు, రవీంద్ర, కుమారి, విజయలక్ష్మి, పుల్లయ్య, సంజమ్మ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సౌకర్యాలు ఉండాలి ఎమ్మెల్యే అమిలినేని

విశాలాంధ్ర, కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రి లో ఆక్సిజన్‌తో పాటు తగిన సౌకర్యాలు ఉండేలా చూసుకోవా లని, అలాగే సిబ్బంది సమయ పాలన పాటించాలని, ఇక్కడి ఏ సౌకర్యాలు లేవో తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అన్నారు. గుండెపోటు వచ్చిన వారికి ప్రథమ చికిత్స కొరకు ఇచ్చే స్టేమి ఇంజక్షన్ సేవలను ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. ఆసుపత్రిలో తగి నుండి బెడ్లు సమకూర్చుకోవాలని ఈ మేరకు ఉన్నతాధికలతో చర్చించి చర్యలు తీసుకుంటాను అన్నారు. అత్యవసర సేవలకు రోగులు ఇబ్బందులు పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అంబులెన్స్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఆసుపత్రి స్థాయి పెంచడానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌కు వినతిపత్రం అందించానని భవిష్యత్తులో మరిన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు.

కంబదూరు ఎస్సైకి ఉత్తమ పురస్కారం



విశాలాంధ్ర , కళ్యాణదుర్గం: కంబదూరు మండలం సబ్ ఇన్‌స్పెక్టర్ పి వై ఆంజనేయులుకు ఉత్తమ అధికారిగా గుర్తించి గురువారం స్వాతంత్ర దినోత్సవ పురస్కరించుకొని రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్ అవార్డు అందించారు. ఎస్సై సేవలను అభినందించారు. కార్యక్రమంలో కలెక్టర్ ఎస్పీ పాల్గొన్నారు

దేశాన్ని నాడు బ్రిటిష్ వాళ్ళు పాలిస్తే నేడు అంబానీ అదానీ పాలిస్తున్నారు

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్

విశాలాంధ్ర బ్యూరో, అనంతపురం: సిపిఐ జిల్లా కార్యాలయం ఆవరణలో స్వాతంత్ర 78వ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జగదీష్ హాజరై జండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, సహాయ కార్యదర్శి నారాయణస్వామి, సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జగదీష్, జాఫర్ మాట్లాడుతూ దేశంలో ఉన్న సంపాదన కులగోట్టి వారి దేశానికి తీసుకుపోవడాన్ని పద్ధతుల్లో వారి ఆధీనంలో మనమంతా పాలించబడ్డాం అందుకోసమే భారత దేశ స్వాతంత్రం కోసం శాంతియుత ఉద్యమాలు తిరుగుబాటు ఉద్యమాలు ఎన్నో జరిగాయి ఆ ఉద్యమాల్లో ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేశారు ఆ ప్రాణ త్యాగాలలో భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఎందరో ఉన్నారని తెలిపారు. ప్రపంచంలోనే 140 కోట్ల జనాభా కలిగిన భారతదేశం ఉన్నప్పటికీ ఇప్పటికీ భారత దేశంలో చాలామంది ప్రజలకు ఆకలితో అలమటిస్తూ చనిపోతున్న దౌర్భాగ్యమైన స్థితిలో భారతదేశం ఉందన్నారు. భారతదేశాన్ని నాడు బ్రిటిష్ వారు పరిపాలిస్తే నేడు అంబానీ అదాని చేతుల్లో భారతదేశం నడుస్తుందని పేర్కొన్నారు. పేదరికం లేని సమాజంగానే దోపిడీ లేని ఉండాలని తెలిపారు. భారతదేశ స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న లేని భారతీయ జనతా పార్టీ బ్రిటిష్ వారికి మద్దతుగా పనిచేసిన వారు నేడే దేశాన్ని పరిపాలిస్తుండడం సిగ్గుచేటు అన్నారు. జలియన్వాలా బాగ్ ఉద్యమంలో బ్రిటిష్ వారు ఎంతో మంది పైన కాల్పులు జరిపి ప్రాణాలు తీశారని గుర్తు చేశారు. దేశ స్వతంత్రం కోసం కులం మతం చూడకుండా అందరూ ఐకమత్యంతో పోరాటంలో పాల్గొన్నారు.. భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని పిలుపునిచ్చిన దేశంలో ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి, నగర కార్యదర్శి శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు సి. లింగమయ్య, బి. కేశవరెడ్డి, బి. రమణయ్య,పద్మావతి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి ,మహిళా సమైక్య జిల్లా అధ్యక్షులు పార్వతి ప్రసాద్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు జయలక్ష్మి, చాంద్బాషా, శ్రీనివాసులు ఎల్లుట్ల నారాయణస్వామి ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి హనుమంతు నగర అధ్యక్షులు మంజునాథ్ సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు సమితి సభ్యులు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు

రాయదుర్గం సీపీఐ కార్యాలయంలో..

విశాలాంధ్ర,రాయదుర్గం-అర్బన్: సిపిఐ అనంతపురం జిల్లా కార్యవర్గ సభ్యులు నాగార్జున 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వాతంత్ర సమర యోధులను స్మరించు కుంటూ సిపిఐ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. భిన్న మతాలు భిన్న సంప్రదాయాలు కలిగిన దేశంలో కులమత వర్ణ భేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ జాతీయ జెండా చేత పట్టుకుని వందేమాతరం అంటూ భారత్ మాతాకీ జై అంటూ నినాదాలతో మార్మోగుతున్నది అన్నారు. ఆంగ్లేయుల దురాక్రమణ పాలనను తరిమికొట్టడానికి ఎందరో త్యాగాలు చేశారన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు గురుస్వామి, తిప్పేస్వామి, నర్సింహులు, దుర్గన్న, నాయకులు కొట్రెష్, దినకర్, సమీర్, ఇబ్రహీం, పోలిశెట్టి పాల్గొన్నారు.

జేఎన్‌టీయూలో ఉపకులపతి ఆచార్య సుదర్శన్ రావు, విద్యార్థులు

జాతీయ పతాకాన్ని ఎగరవేసిన ఎమ్మెల్యే కాలువ

విశాలాంధ్ర,రాయదుర్గం,అర్బన్: రాయదుర్గం మున్సిపల్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా రాయదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు పాల్గొన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ శిల్పతో కలసి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, మన దేశాన్ని రెండు శతాబ్దాలుగా ఆంగ్లేయులు పాలించారు. స్వాతంత్ర్యం కసం ఎందరో మహానుభావులు తమ ప్రాణాలు లెక్క చేయకుండా పోరాడారని చెప్పారు. గ్రామ స్వరాజ్యం కోసం ఎన్‌డిఏ ప్రభుత్వం రాష్ట్రంలో దేశంలో గాని సంక్షేమాలకు పెద్ద పీటవేస్తున్నామని తెలిపారు.

త్యాగమూర్తుల ఫలితమే ఈ శుభదినం ఎమ్మెల్యే శ్రావణి శ్రీ

విశాలాంధ్ర, శింగనమల: ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్యం సిద్ధించిం దని బుక్కరాయసముద్రం జిల్లా పరిషత్ హైస్కూల్లో 75వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొని మువ్వన్నెల పతాకాన్ని ఆవిష్కరించారు, అనంతరం ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మన రాష్ట్రంలో,మనకు కూడా స్వాతంత్రం వచ్చిందని, పార్టీలు కులాలు మతాలకు తావు లేకుండా దేశమంతా కలసి జరుపుకునే పండుగ ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవమనే పండుగన్నారు. దేశం మనకు ఏమి చేసింది అనేది కాకుండా మనం దేశానికి ఏం చేయాలి అని యువత ఆలోచించాలని పిలుపునిచ్చారు.

రాయదుర్గంలో

రాయదుర్గం-అర్బన్: రాయదుర్గం పట్టణం లో కోర్టు, పోలీస్‌స్టేషన్, తాసిల్దార్ కార్యాలయం, రెపరెపలాడిన జాతీయ జెండా. జూనియర్ సివిల్ జడ్జి రమ్య, కోర్టు ఆవరణ లో పతాకావిష్కరణ గావించారు. పోలీస్ స్టేషన్‌లో అర్బన్ సీఐ శ్రీనివాసులు, తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ రఘు, చేతుల మీదుగా పతాకా విష్కరణ గావించి జెండా వందనం చేపట్టారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. మున్సిపల్ చైర్ పర్సన్ శిల్ప మాట్లాడుతూ, స్వాతంత్ర సమరయోధులు చూపిన అడుగుజాడల్లో నడుద్దాం అని పిలుపునిచ్చారు.

ప్రజలకు మెరుగైన సేవలందిద్దాం.. ఎస్పీ

విశాలాంధ్ర అనంతపురం: దేశం కోసం పాటుపడిన త్యాగధనుల ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుని విధుల్లో పునరంకితమై ప్రజలకు మెరుగైన సేవలు అందిద్దా మని ఎస్పీ కె.వి.మురళీకృష్ణ పిలుపునిచ్చారు. 78 వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని ఆయన గురువారం జిల్లా పోలీసు కార్యాలయం లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. బ్రిటీష్ దాస్యశృంఖలాల నుంచీ భారతావని స్వేచ్ఛావాయువులు పీల్చినప్పటి నుండీ నేటి వరకు ప్రపంచ దేశాలు మన దేశం వైపు చూసేలా అన్ని రంగాల్లో ఎదగడం జాతి యావత్తు గర్వించదగ్గ విషయమన్నారు.

విశాలాంధ్ర,జేఎన్టీయూఏ: శ్రీ విద్యానికేతన్‌లో..

వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో..

విశాలాంధ్ర అనంతపురం.. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యా లయం ఆవరణలో డీఎంహెచ్ఓ డాక్టర్ ఈబీదేవి జెండా వందనం కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఎంతోమంది దేశ బ్రిటిష్ పాలకులు వ్యాపార నిమిత్తం మన దేశానికి వచ్చి 200 సంవత్సరాలు మనల్ని పరిపాలించారని, బానిసత్వం నుండి బయటపడాలని ఎంతో మంది జాతి పిత మహాత్మాగాంధీ నాయకత్వాన పోరాడి చివరికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం సాధించడం జరిగిందని వైద్య రంగంలో కూడా అనేక మార్పు లు చోటుచేసుకున్నాయని తెలియ జేశారు, స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తితో జిల్లాలో వైద్య ఆరోగ్య సిబ్బంది అంకితభావంతో ప్రజలకు వైద్య సేవలు అందించాలని కోరారు.

ఆశయాలకు అనుగుణంగా పని చేద్దాం

విశాలాంధ్ర, కళ్యాణదుర్గం : 78 సంవత్సరాల కిందట భారతదేశానికి స్వాతంత్రం తీసుకురావడానికి ఎందరో మహానుభావులు కృషి చేశారని వారి ఆశయాలకు అనుగునంగా నేటి యువతరం ముందుకు సాగాలని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పిలుపునిచ్చారు. గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా పట్టణం లోని గాంధీ చౌక్ నందు మహాత్మా గాంధీ కి పూలమాల వేసి జాతీయ జండాకు సెల్యూట్ చేసి జాతీయ గీతాన్ని పాడారు. అక్కడి నుంచి మండల ప్రజాపరిషత్‌లో, అగ్నిమాపక కేంద్రం, అలాగే తెదేపా పార్టీ కార్యాలయంలో మరియు డీఎస్సీ కోచింగ్ సెంటర్ లో విద్యార్థులు అధ్వర్యంలో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

గుత్తితో స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం చేస్తున్న దృశ్యం

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు, శకటాల ప్రదర్శన

విశాలాంధ్ర-పుట్టపర్తి : 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో విద్యార్థుల ప్రదర్శన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. గురువారం పోలీస్ పరేడ్ మైదానంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లాలోని వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు దేశభక్తి గీతాలు సాంస్కృతిక నృత్యాలు అలరించాయి. కూచిపూడి, గిరిజన నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పుట్టపర్తి మండలం జగరాజు పల్లి కేజీబీవీ పాఠశాల విద్యార్థులు బుక్కపట్నం డైట్ కళాశాల విద్యార్థులు గోరంట్ల, కదిరి, ఏపీ ట్రైబల్ రెసిడెన్సి పాఠశాలలు, ధర్మవరం జీవన జ్యోతి ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు పాల్గొని దేశభక్తిని పెంపొందించే విధంగా చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అలాగే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, వ్యవసాయ శాఖ, గ్రామీణ అభివృద్ధి, వెలుగు, మహిళా శిశు సంక్షేమం, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో ఈ వేడుకల్లో పాల్గొన్న వారందరికీ 20 రకాల మొక్కలు ఆ శాఖ వారు పంపిణీ చేశారు. అలాగే పోలీస్ శాఖ, వ్యవసాయ అనుబంధ శాఖ, అగ్నిమాపక శాఖ, గృహ నిర్మాణ శాఖ, జిల్లా పంచాయతీ రాజ్ శాఖ, పర్యాటక శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శకటాల ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకున్నాయి. స్వాతంత్ర్య సమరయోధునికి తోలుబొమ్మలాట కళా ప్రదర్శన కళాకారునికి రాష్ట్ర మంత్రి సవితమ్మ సన్మానించారు. మడకశిర ప్రాంతానికి చెందిన మేలవాయి గోవిందరెడ్డి, పుట్టపర్తి మండలం పెదపల్లికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు చిదంబర రెడ్డి కుటుంబ సభ్యులు ఏవి రమణారెడ్డి, కదిరి ప్రాంతానికి చెందిన గాజుల నరసయ్య కుటుంబ సభ్యులు సీతారాం, ప్రతాప్ లను మంత్రి ఆత్మీయ సన్మానం చేశారు.

ఎందరో అమరుల త్యాగఫలమే నేటి సాతంత్ర్యం

సీపీఎ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

విశాలాంధ్ర-కదిరి: 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సిపిఐ పట్టణ కార్యాలయం వద్ద సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం. వేమయ్య యాదవ్ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం బాలికల కళాశాల సమీపాన పట్నం ఆటో యూనియన్ నాయకులు, వీవర్స్ కాలనీ సమీపంలో భగత్ సింగ్ ఆటో యూనియన్ నాయకులు ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణలో పాల్గొని కేక్ కట్ చేసి పలువురికి పంచి పెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో అమరవీరుల ఉద్యమాలే ఊపిరిగా ప్రాణాలను పణంగా పెట్టి వీరోచిత పోరాటాలు చేసి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని కూకటి వేళ్లతో పెకిలించి మన త్రివర్ణ పథకాన్ని దశ దిశలా వ్యాపింపజేసారని పేర్కొన్నారు. సిపిఐ నాయకులు, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు స్వాతంత్ర దినోత్స శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సహాయ కార్యదర్శి మనోహర్, పట్టణ కార్యదర్శి లియాకత్ అలీ, ఏఐటీయూసి నాయకులు మధు నాయక్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులుమహేంద్ర గణేష్, సాయి, ఆటో యూనియన్ నాయకులు షామీర్, రమణ, రామ్మోహన్, గంగరాజు, గణేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

పేదలకు అన్నం పెడితే, అంత కడుపు మంట ఎందుకు జగన్ రెడ్డి

విశాలాంధ్ర-పెనుకొండ: నియోజకవర్గం కేంద్రంలో రాష్ట్ర బీసీ వెల్ఫేర్ సవితమ్మ అన్నారు. క్యాంటీన్ ల ప్రారంభం నేపథ్యంలో తన సొంత ఖర్చుతో నడుపుతున్న అన్నా క్యాంటీన్‌లో మాట్లాడుతూ టీడీపీ సిద్ధాంతం అయినపేదలకు పట్టెడన్నం పెట్టాలనే గొప్ప సంకల్పంతో ఆనాడు ఎన్టీఆర్ అన్నా క్యాంటీన్ లు పెడితే పేదల ద్రోహి జగన్ రెడ్డి ముఖ్యమంత్రి కాగానే అన్నా క్యాంటీన్ లు రద్దు చేసి పేద ప్రజల కడుపుకొట్టడానే విషయం ప్రజలందరూ గుర్తు పెట్టుకోవాలన్నారు. మా సంకల్పం ముందు అవేమీ నిలపడలేదని చెప్పారు. అదేవిధంగా పెనుకొండ నియోజకవర్గ కేంద్రంలో నిరుపేదలకు ఎన్టీఆర్ అన్నా క్యాంటీన్ ద్వారా పెనుకొండలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద 429వ రోజులుగా అన్నా క్యాంటీన్ ద్వారా భోజనం ఏర్పాటు చేస్తున్నామని మంత్రి సవితమ్మ తెలిపారు.

దేశభక్తిని పెంపొందించుకోవాలి..

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రజలందరూ దేశభక్తిని పెంపొందించుకోవాలని ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జింక చలపతి పేర్కొన్నారు. పట్టణంలోని కేశవనగర్‌లోని సిపిఐ కాలనీలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని గాంధీ విగ్రహానికి జిల్లా చేనేత కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు గుర్రం వెంకటస్వామి జిల్లా చేనేత సంఘం ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణలు 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. స్వాతంత్రం కోసం ఎంతోమంది ప్రాణ త్యాగం చేశారని, ఆ ప్రాణ త్యాగం వృధా కాదని, అందరూ దేశభక్తిని పెంపొందించుకొని దేశ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రవికుమార్, చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రాజా, పట్టణ నాయకులు శ్రీధర్, శ్రీనివాసులు, బాల రంగయ్య, సురేష్, కేశవ, ఆదినారాయణ, బాబు, చేనేత సంఘం కార్యవర్గ సభ్యులు రవి, నారాయణ, శ్రీధర్, శ్రీనివాసులు రంగయ్య, కేశవ, చెన్నంపల్లి శ్రీనివాసులు పాల్గొన్నారు.

దేశ అభివృద్ధికి పాటుపడాలి..

జడ్జి గీతావని, ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని సీనియర్ సివిల్ జడ్జ్ గీతావాణి, ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి, డీఎస్పీ శ్రీనివాసులు, ఎమ్మార్వో నటరాజు, మున్సిపల్ కమిషనర్ రామ్కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. కోర్టు ఆవరణలో జడ్జి గీతావాణి, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి, డీఎస్పీ కార్యాలయంలో డిఎస్పి శ్రీనివాస్, తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో నటరాజ, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ కాచెర్ల లక్ష్మి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జడ్జి, ఆర్డిఓ, ఎమ్మార్వో కమిషనర్, డి.ఎస్.పి నువ్వు మాట్లాడుతూ 78 సంవత్సరాల కింద ఎంతోమంది తమ ప్రాణాలను త్యాగం చేశారని, ఆ త్యాగ ఫలితమే నేడు మనమందరం జీవించడం జరుగుతుందని తెలిపారు. దేశం నాకేమీ ఇచ్చింది అని అనుకోకుండా, దేశానికి నేను ఏమి ఇచ్చాను అన్న ఆలోచనలతో ముందుకు వెళ్లాలని తెలిపారు. దేశం అభివృద్ధి కావాలి అంటే నిస్వార్థంగా సేవలు కొనసాగించాలని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులందరూ కూడా ప్రజల సమస్యను పరిష్కరించేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగముల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో వేడుకలు.

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలో ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. బీజేపీకార్యాలయంలో ధర్మవరం అసెంబ్లీ ఇన్‌చార్జి హరీష్, అంబటి సతీష్, సీనియర్ బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. టీడీపీ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. తదుపరి జనసేన పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని వివిధ వార్డుల్లో ఘనంగా స్వాతంత్ర వేడుకలను నిర్వహించుకున్నారు. జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తదుపరి మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎన్ టి ఏ కూటమి నాయకులు మాట్లాడుతూ యావత్ దేశం మొత్తం గర్వించేలా మన జాతీయ పతాకం సగవునంగా ఎగురుతోందని ఇలాంటి సంతోషం వెనుక ఎంతోమంది ప్రాణ త్యాగాలు ఉన్నాయని తెలిపారు. దేశంలో ప్రతి ఒక్కరూ శాంతి, సమానత్వం ఐక్యతతో ఉంటేనే ఏదైనా సాధించగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

దేశ నాయకుల త్యాగమే స్వాతంత్ర్యం

విశాలాంధ్ర-ధర్మవరం: దేశ నాయకుల త్యాగఫలమే నేడు స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకోవడం వాస్తవమేనని గ్రంథాలయ అధికారిని సౌభాగ్యవతి, వివేకానంద డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ భాస్కర్ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి సూపర్టెంట్ మాధవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. గ్రంథాలయంలో పాఠకులు, సిబ్బంది నడుమ గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి జాతీయ జెండా ఎగురువేగా, వివేకానంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ రెడ్డి జెండా ఆవిష్కరించగా, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ మాధవి జాతీయ జెండాను ఎగురవేశారు. దేశ స్వాతంత్రం కోసం ప్రాణ త్యాగాలు చేసిన వారి సేవలు మరువలేనివని, దేశభక్తి కోసం అందరూ కట్టుబడి ఉండాలని తెలిపారు. వివేకానంద డిగ్రీ కళాశాలలో విద్యార్థులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు, విద్యార్థులు, వివేకానంద డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ డిప్యూటీ తహాశీల్దారుగా రాంభూపాల్ రెడ్డి..

విశాలాంధ్ర-గుడిబండ: గుడిబండ డిప్యూటీ తహాశీల్దార్ రాంభూపాల్ రెడ్డి పెనగొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ చేతులతో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ అవార్డు అందుకున్నారు. అనంతరం గుడిబండలోని తహాశీల్దార్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎ.ఎస్ఐ చంద్రశేఖర్, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీపతి, విఆర్ఓ త్యాగరాజు, నరసింహమూర్తి, రాజు, తిప్పేస్వామి, విఆర్ఏ లు నరసింహమూర్తి, గురుస్వామి, హెూంగార్డ్ రామప్ప, పాల్గొన్నారు.

లేపాక్షి విద్యుత్ కార్యాలయానికి ఉత్తమ అవార్డు..

విశాలాంధ్ర-లేపాక్షి : లేపాక్షి మండల విద్యుత్ కార్యాలయంకు ఉత్తమ ప్రతిభ అవార్డు దక్కింది. ఆంధ్రప్రదేశ్లోని మూడు డిస్కంలు (ఏపీయస్పడిసీ) లలో ఐదు ఉమ్మడి జిల్లాలైన అనంతపురం, కర్నూలు, కడప, చిత్తూరు, నెల్లూరు జిల్లాలకు సంబంధించి 300 సెక్షన్లలో సరైన కాలంలో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ప్రజలకు అందించారు. విశిష్ట సేవలను గుర్తించిన ప్రభుత్వం గురువారం తిరుపతిలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురష్కరించుకుని ఏఈ వెంకటేశులు ఉన్నత అధికారులు చేతులు మీదుగా అవార్డును పొందారు. అదేవిధంగా ఎస్ఐ గోపి, మహిళ పోలీసు చందన, జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న వాచ్మెన్ అంజనేయులు ప్రతిభ అవార్డులను పొందారు.

ప్రయాణికుల క్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

విశాలాంధ్ర-పుట్టపర్తి : ప్రయాణికుల క్షేమమే టీడీపీ కూటమి ప్రభుత్వ ధ్యేయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు. పుట్టపర్తి ఆర్టీసీ బస్టాండ్‌లో పుట్టపర్తి టు శ్రీశైలం కు నూతన ఆర్టీసీ బస్సు సర్వీసును గురువారం ఎమ్మెల్యే ప్రారంభించారు. వీరితోపాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి పార్టీ మధుసూదన్, డిఎం ,జనసేన ఉమ్మడి జిల్లాల ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్ బిజెపి జిల్లా అధ్యక్షుడు శేఖర్‌లు ఉన్నారు. ఈ సందర్భంగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ప్రయాణికుల క్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్దపీట వేశారని పేర్కొన్నారు ప్రజల సంక్షేమమే టిడిపి ప్రభుత్వ ధ్యేయమన్నారు. పుట్టపర్తి ప్రాంతానికి అన్ని నియోజకవర్గాల నుంచి ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను కోరారు. ఆర్టీసీ ఆర్ఎం మధుసూదన్ డిఎం వినాయతుల్లా పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేయడంలోనే సంతృప్తి

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రజలకు సేవ చేయడంలోనే నిజమైన సంతృప్తి ఉందని, దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన వారి సేవలను ప్రతి ఒక్కరు బాధ్యతగా గుర్తించి వారి అడుగుజాడల్లో నడవాలని లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేణుగోపాలాచార్యులు రమేష్ బాబు, యువర్ ఫౌండేషన్ అధ్యక్షులు నాగేంద్ర, కార్యదర్శి జయరాం, రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు జయసింహ, నాగభూషణం తెలిపారు. వీరందరూ 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. లైన్స్ క్లబ్ వారు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, యువర్ ఫౌండేషన్ వారు డాక్టర్ సుబ్బారావు క్లినిక్ లో, రోట్లి క్లబ్ వారు పార్కులో ఘనంగా నిర్వహించుకున్నారు. దేశం అభివృద్ధి కావాలి అంటే ప్రతిఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, ఐక్యమత్యంగా ఉన్నప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

దేశభక్తిని అలవర్చుకోవాలి...

విశాలాంధ్ర-ధర్మవరం: పాఠశాలలోని విద్యార్థులందరూ కూడా చిన్నతనంలోనే దేశభక్తిని అరవర్చుకోవాలని యశోద కాన్సెప్ట్ స్కూల్ డైరెక్టర్ పృథ్వీరాజ్, సాధన స్కూల్ కరస్పాండెంట్ సీతాపతి, కాకతీయ విద్యా నికేతన్ ఫౌండర్ రామిరెడ్డి, కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలలో కళాశాలలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. కరెస్పాండెంట్లు, ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు స్వాతంత్రము కోసం ప్రాణ త్యాగాలు అర్పించిన దేశ నాయకుల కథలను వివరించినప్పుడే, వారిలో దేశభక్తి పెంపొందిస్తుందని తెలిపారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో యశోద పాఠశాల, సాధన స్కూలు, కాకతీయ స్కూల్, కేహెచ్ డిగ్రీ కళాశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎందరో స్వాతంత్ర సమరయోధుల కష్టార్జితమే నేటి స్వాతంత్ర్యం

- ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోహన

విశాలాంధ్ర-ధర్మవరం: ఎందరో స్వాతంత్ర సమరయోధుల కష్టార్జిత ఫలితమే నేడు స్వాతంత్ర వేడుకల ఫలితం అనుభవిస్తున్నామని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోహనా తెలిపారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో పాత్రికేయులు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం మోహన మాట్లాడుతూ నేడు ప్రజలకు ప్రభుత్వానికి వారిదిగా పాత్రికేయులు ఉన్నారని, ప్రజలకు న్యాయం చేసే విధంగా పాత్రికేయులందరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. స్వార్థం వీడి నిస్వార్థంతో పని చేసినప్పుడే మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ప్రతి పాత్రికేయుడు నిత్య విద్యార్థి అని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి మురళీగౌడ్ తో పాటు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.

జాతీయ పతాకాన్ని జడ్జికి అందజేసిన ఎంఎం డిఏ నాయకులు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కోర్టు జడ్జి గీతా వాణి కి ఎం ఎం డి ఏ నాయకులు జిల్లా అధ్యక్షులు రోషన్ జమీర్, ధర్మవరం నియోజకవర్గ అధ్యక్షులు సయ్యద్ దాదా పీర్, సభ్యులు కలిసి జాతీయ పతాకాన్ని జడ్జికి అందజేశా రు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ జాతీయ పతాకం ప్రాధాన్యతను వారి వివరించారు. స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన సమరయోధుల ను గుర్తించుకొని దేశ అభివృద్ధి కోసం పాటుపడాలని తెలిపారు. అదేవిధంగా ప్రతి మనిషి స్వార్థాన్ని వీడి నిస్వార్థంతో జీవించినప్పుడే మంచి భవిష్యత్తు, మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

పెనుగొండ కోర్టు ప్రాంగణంలో...

విశాలాంధ్ర-పెనుకొండ : సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సీనియోర్ సివిల్ జడ్జి వాసుదేవన్ పతాక ఆవిష్కరణ చేశారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బుజ్జప్ప, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ముజీబ్ పసపుల సయ్యద్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు వాల్మీకి శ్రీనివాసులు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు దొరన్నగారి నాగరాజు, న్యాయవాదులు శర్మ, నాగిరెడ్డి, జావిద్, బాలాజీ, హరీష్, గొల్ల లక్ష్మీనారాయణ, శ్రీమతి సాయి ప్రేమ, ప్రకాష్, సుబ్రమణ్యం కోర్టు సిబ్బంది స్వాతంత్ర్య సమరయోధుల సేవలు గుర్తు చేశారు

లేపాక్షిలో మండల కేంద్రంలో..

కదిరి ప్రభుత్వ పాఠశాలలో జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కందికుంట

పెనుకొండ సిపిఐ పార్టీ కార్యాలయంలో...

విశాలాంధ-పెనుకొండ: నగర పంచాయతీ పరిధిలోని సిపిఐ వారిశ్రీకృష్ణదేవరాయ కాలనీలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు దేశమంతా ఘనంగా జరుపుకునే సందర్భంగా సీపీఐ శ్రీకృష్ణదేవరాయ కాలనీలో ఘనంగా జరుపుకొని, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. స్వాతంత్ర ఉద్యమంలో అమరులైన వంటి నాయకులు స్మరిస్తూ వారి త్యాగాల ఫలితంగానే మనకు స్వాతంత్రం వచ్చిందని, కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీరాములు మాట్లాడుతూ మహాత్మాగాంధీ శాంతి మన ఆయుధమని, శాంతియుతంగానే మనం స్వాతంత్రాన్ని సాధించాలని, హింసతో స్వాతంత్రం సాధించకూడదని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకుడు కిష్టప్ప జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు

బుక్కపట్నంలో..

రోళ్ల మండల కేంద్రంలో..

ఎగ్జామ్ ప్యాడ్‌ల పంపిణీ

విశాలాంధ్ర-గుడిబండ: మండలంలోని గుడిబండ గ్రామపంచాయతీ సర్పంచ్ జీబీ కరుణాకర్ గౌడ్ 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో గ్రామ పంచాయతీలోని గుడిబండ, మోపర గుండు, సింగేపల్లి, కుంగీరానపాళ్యం, గ్రామాలలో ఉన్నాఠశాలలోని విద్యార్థులకు రూ.75 వేల రూపాయల విలువ చేసే 550 ఎగ్జామ్ ప్యాడ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి మార్కులు సాధించి పాఠశాల ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ గోవిందప్ప, సర్పంచ్ జి.బి.కరుణాకర్ గౌడ్, పాఠశాల కమిటీ చైర్మన్ సుధాకర్, పిఈటి లు అజహరుద్దీన్, సాయికృష్ణ పాల్గొన్నారు.

పెనుకొండలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో..

నల్లమాడ మండల కేంద్రంలో..

పెనుకొండలోని మండల పరిషత్ కార్యాలయంలో...

ఓడిసి రూరల్‌లో....

ఓబులదేవర చెరువులో....

కొత్తచెరువులో....

పరిగిలో మండల కేంద్రంలో..

ముదిగుబ్బలో....

అగళిలో..

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 16, ఆగస్టు 2024

ఎందరో త్యాగ ఫలితమే నేటి స్వాతంత్ర్య ఫలాలు..

విశాలాంధ్ర బ్యూరో, అనంతపురం: దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది అంటే ఎందరో ప్రాణాలు త్యాగాలు చేయడంతో నేనను బిజెపి రాయలసీమ జోనల్ ప్రధాన కార్యదర్శి కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ భారతదేశం స్వాతంత్రం రావడానికి అనేకమంది స్వాతంత్ర సమరయోధులు త్యాగధనుల త్యాగాలే కారణమన్నారు. అలాంటి త్యాగదనులందరినీ కూడా నేటి సమాజానికి వారి పోరాటాలు తెలియజేసే బాధ్యత మనకుందని, కొన్ని లక్షల మంది స్వాతంత్రం కోసం ప్రాణాలర్పిస్తే వచ్చిన స్వాతంత్రం భారతంలో మనం ఎంత స్వేచ్ఛగా ఈరోజు బతుకుతున్నామని అతి చిన్న వయసులోనే ప్రాణాలకు ఇచ్చిన భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్,ఝాన్సీ లక్ష్మీబాయి, వీర సావర్కర్, సుభాష్ చంద్రబోస్ ఇలా అనేకమంది తమ జీవితాలను త్యాగం చేశారని స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాల్లో గత పది సంవత్సరాలుగా మన దేశం ఎంతో గర్వపడే విధంగా మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు నిరంతరం పనిచేస్తూ దేశాన్ని ప్రపంచ పటంలో ఉన్నత స్థాయిలో పెట్టాడని నరేంద్ర మోడీ గారి నాయకత్వంలో మన భారతదేశం విశ్వ గురువుగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు రత్నమయ్య, లలిత్ కుమార్, అల్లాడి రామచంద్రయ్య, ఆదిలక్ష్మమ్మ, పైల నరసింహయ్య, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, రెడ్డి, శ్రీధర్, నాగరాజు, ఆజేష్ యాదవ్, సూర్యప్రకాష్, రంజిత్ ఇలియాజ్, అనంత కుమారి, మల్లీశ్వరి, రవికుమార్, చలపతి, వెంకటేష్, శివ, మండల అధ్యక్షులు అయ్యన్న, బోయ లక్ష్మణ్ ,వెంకట నారాయణ గౌడ్, గౌతమ్, సుధాకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

హైవేపై ఫ్లై ఓవర్ నిర్మించండి....

విశాలాంధ్ర, శింగనమల : శింగనమల మరవ కొమ్మన ఎన్‌హెచ్ 44 డి ఆరు వరసల రోడ్డు వస్తున్నందున మరువ కొమ్మలో ఫ్లై ఓవర్ బ్రిడ్జిని నిర్మించాలని శింగనమల మండల ప్రజలు కోరుతున్నారు. శింగనమల మండల ప్రజలు అనంతపురం వెళ్లాలంటే శివపురం పెద్దమ్మ గుడి దగ్గరకు పోయిఒక కిలోమీటర్ వెనక్కివెళ్లి హైవేపై వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, అన్ని గ్రామాలలో మాదిరి శింగనమల మరవకొమ్మన కూడా ఫ్లైఓవర్ నిర్మిస్తే అనుకూలంగా ఉంటుందని, ప్రజలు కోరుతున్నారు, నియోజకవర్గ కేంద్రానికి సక్రమమైన మార్గము లేకపోతే అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని, ఇప్పటికైనా అధికారులు, శాసన సభ్యురాలు,నాయకులు చొరవ చూపించి ఫ్లై ఓవర్ నిర్మాణాన్ని ఏర్పాటు చేయాలని శింగనమల మండల ప్రజలు కోరుతున్నారు

కరెంటు కోతలతో తల్లడిల్లుతున్న రైతులు, ప్రజలు



విశాలాంధ్ర, శింగనమల : శింగనమల నియోజకవర్గం వ్యాప్తంగానాణ్యమైన కరెంట్ కరువైందని రైతులు వాపోతున్నారు, కరెంటు ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు పోతుందో అర్థం కాక అయోమయ పరిస్థితుల్లో రైతులు తలలు పట్టుకుంటున్నారు, వర్షాకాలంలో కూడా వేసవిని తలపిస్తూ కరెంటు కోతలు విధిస్తున్నారు, ఉదయం పోతే రాత్రికి ఎప్పుడొస్తుందో తెలియని అయోమయ పరిస్థితుల్లో ప్రజల తల్లడిల్లుతున్నారు,ఇలాంటి పరిస్థితుల్లో చినుకు రాలితే దోమల బెడదతో అనేక రోగాల బారిన పడుతున్నామని, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, విద్యుత్ అధికారులకు, ఫోన్ ద్వారా సంప్రదిస్తే కనీసం సమాధానం కూడా చెప్పలేని పరిస్థితుల్లో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని,ఫోన్ కూడా ఎత్త కుండా వున్నారని,కరెంట్ పోతే ఎవరిని అడగాలోఅర్థం కాని పరిస్థితుల్లో కొట్టుమిట్టా దుతున్నామని, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,కరెంటు లేకున్నా బిల్లులు మాత్రం వేలల్లో వస్తున్నాయని, కరెంటు పోతే ఏ అధికారిని అడగాలో దిక్కుతో చని పరిస్థితుల్లో శింగనమల నియోజకవర్గం ప్రజలున్నారని,రైతులు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,కరెంట్ కోతలతో త్రాగునీటికష్టాలు అధికమయ్యాయని, కుళాయిల్లో నీల్లు రాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి సక్రమంగా కరెంటును అందించాలని ప్రజలు రైతులు కోరుతున్నారు.

కాంగ్రెస్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర, అనంతపురం అర్బన్ : 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అనంతపురం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాప్ రెడ్డి,రాష్ట్ర మైనార్టీ ప్రెసిడెంట్ దాదా గాంధీ,జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కాపు గాజుల వాసు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలసి అంబేద్కర్ ,గాంధీ ,నెహ్రూ నాయకుల చిత్రపటాల కి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండ్లపల్లి ప్రతాప్ రెడ్డిలు జాతీయ జెండా ఆవిష్కరించి, జాతీయ గీతం ఆలపించి, జెండా వందనం చేసి దేశ ప్రజలకు 78 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం వారు మాట్లాడుతూ.. భారతీయులు స్వేచ్ఛా వాయువులు పీల్చే క్షణాలు మొదలై నేటికి సరిగ్గా 78 సంవత్సరాలు పూర్తి చేసుకున్నామన్నారు . స్వాంతంత్ర్య ఉద్యమ నాయకులు దేశ స్వాతంత్రం కోసం చేసిన సేవలను కొనియాడారు. దేశ ప్రజలకు స్వాతంత్ర్య ఫలాలు అందించాలని లక్షలాది కాంగ్రెస్ శ్రేణులు ప్రాణత్యాగాలు చేశారని గుర్తుచేశారు. దేశ నిర్మాణంలో కాంగ్రెస్ పాత్ర ఎంతో ఉందని అన్నారు. దేశం మరింత అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు.. ఈ సందర్భంగా ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జానీ వెస్లీ, రాజుకాలనీ కొండారెడ్డి, ఓబిసి మాజీ అధ్యక్షులు రామచరన్ యాదవ్ ,రాజు ,కృష్ణ ,హరి రామాంజనేయులు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పరమేశ్వర్ రెడ్డి ,మూర్తి, భరత్ ఎస్సీ సెల్ మహిళా నాయకురాలు కవిత తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ఉత్తమ విద్యార్థులుగా ఎదిగి దేశ ఖ్యాతిని చాటాలి

నృత్య పోటీల్లో మాంటిసోరి విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర, రాప్తాడు.. విద్యార్థి దశ నుంచి ఉత్తమ విద్యార్థులుగా రాణిస్తూ భారతదేశ ఖ్యాతిని చాటాలని ఎండీ కృష్ణభరత్ పిలుపునిచ్చారు. 78 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గోళ్లపల్లి వద్ద ఉన్న మాంటిస్సోరి ఎలీట్ పాఠశాలలో జెండా పండుగను అంగరంగ నిర్వహించారు. హర్ దిల్ పే తిరంగా అనే కొత్త నినాదానికి శ్రీకారం చుడుతూ మువ్వన్నెల పతాకాన్ని ఆవిష్కరించారు. మాంటిస్సోరి విద్యార్థులు అనంతపురం పరేడ్ గ్రౌండ్స్ లో చేసిన నృత్యం ఆహుతులను విశేషంగా ఆకట్టుకోవడంతో పాటు ప్రథమ బహుమతి కూడా దక్కించుకుంది. మాంటిసోరి పాఠశాల యాజమాన్యాన్ని జిల్లా అధికారులు అభినందించారు.

అమరవీరుల పోరాటాలు మరువలేనివి...

-ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి

విశాలాంధ్ర, రాప్తాడు: దేశానికి స్వాతంత్రం రావడానికి అమరవీరులు చేసినపోరాటాలు ఎనలేనివని ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి, జెడ్పీటీసీ పసుపుల హేమావతి కొనియాడారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సాల్మన్, ఈఓఆర్డీ నరసింహారెడ్డి, టీడీపీ కన్వీనర్ పంపు కొండప్ప, ఏపీఓ సావిత్రి, టెక్నికల్ అసిస్టెంట్లు నాగరాజు, పరందామ, ఫీల్డ్ అసిస్టెంట్ తలారి శివ, దండు నరేంద్ర తదితరులు పాల్గొన్నారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ పి. విజయకుమారి, డిటి సురేష్ ఈడిటి మల్లికార్జున, సీనియర్ అసిస్టెంట్ రామాంజనేయులు, ఆర్ ఐ హేమావతి, వీఆర్వోలు, విఆర్ఏలు తదితరులు జాతీయ జెండాను ఎగురవేసి వందనాలు సమర్పించారు. పోలీస్ స్టేషన్లో సీఐ టీవీ శ్రీహర్ష, ఏఎస్ఐలు, పోలీసులు జాతీయ జెండాను ఎగరవేసి వందన సమర్పణ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శివకృష్ణ, సిహెచ్ శివప్రసాద్, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలతో కలిసి జాతీయ జెండాను ఎగరవేశారు. లైబ్రరీ ఎదుట లైబ్రేరియన్ వీరనారాయణ రెడ్డి పాఠకులతో కలిసి జాతీయ జెండాను ఎగరవేశారు. మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయం, ప్రాథమిక పాఠశాలల్లో సర్పంచ్ సాకే తిరుపాల్, ఇతర పంచాయతీల్లో ఆయా సర్పంచులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఏపీ మోడల్ స్కూల్లో చైర్మన్ నాగరత్న ప్రిన్సిపల్ పద్మజాదేవి, కేజీబీవీ లో మున్సిపల్ ముత్యాలమ్మ, ఆయా ఉన్నత పాఠశాలల్లో హెచ్ఎంలు, చైర్మన్లు జాతీయ జెండాలు ఎగురవేశారు.

విద్యార్థుల ప్రతిభను అభినందించిన మంత్రి పయ్యావుల కేశవ్

విశాలాంధ్ర, కూడేరు: కూడేరు మండల కేజీబీవీ పాఠశాల విద్యార్థినిలు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అనంతపురం పేరెంట్ మైదానం నందు దేశభక్తి జానపద నృత్య నాట్యములు ప్రదర్శించారు, 78వ దినోత్సవం సందర్భంగా అనంతపురం జిల్లాలో కూడేరు మండలం కస్తూర్బా పాఠశాలలో విద్యార్థినిలు జానపద నృత్య ము లోరెండవ బహుమతి విజయం విజయం చేకూర్చారు, విద్యార్థినిలు సాధన వెనక పాఠశాలలో ఉపాధ్యాయులను, ఉద్యోగ బృందం సిబ్బందిని, విద్యార్థులను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివ పయ్యావుల కేశవ్ అభివర్ణించారు..కస్తూరిబా పాఠశాల విద్యార్థులు ప్రతిభ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కుడేరు మండలం కస్తూర్బా పాఠశాల విద్యార్థులు, ఎస్ఓ ఉమాదేవిని, పి ఈ టి అంజినా బాయ్‌ను పాఠశాల సిబ్బందిని మంత్రి పయ్యావుల కేశవ్, కలెక్టర్ ఎస్పీ చేతుల మీదుగా బహుమతిని అవార్డును అందజేశారు..

బహుజన చైతన్య వేదిక ఆధ్వర్యంలో ప్రతిభా అవార్డులు

విశాలాంధ్ర-పెనుకొండ : పదవతరగతిలో ఎక్కువ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను గురువారం బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు శివరామకృష్ణ ఆద్వర్యంలో పెనుకొండ పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ పాఠశాలలో 2023-24 విద్య సం//లో 10వ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన పెనుకొండ, రొద్దం, సోమందేపల్లి ,గోరంట్ల తదితర మండలల్లో పదవ తరగతిలో ఎక్కువ మార్కులు సాధించిన వారికి "ప్రతిభ పురస్కారం" మెమోంటో మరియు శాలువా తో విద్యార్థిని విద్యార్థులకు మరియు వారి తల్లితండ్రులకు సత్కరించడం జరిగినది. రొద్దం మండలం నుండి చాకల దర్శన్ అనే అబ్బాయి 585 మార్కులు సాధించినందుకు గాను, మునిమడుగు నరేష్‌కి 568 మార్కులు, కె అక్షయ 555 మార్క్స్, పెనుకొండ విద్యార్థి త్రిషా 550 మార్క్స్,మౌనిక 535 మార్క్స్,రేణుకా 512 మార్క్స్,నిహారిక 501,చల్లాపల్లి జయంతి 545 మార్క్స్,గీతాంజలి గోరంట్ల 537 మార్క్స్‌పై వారందరికీ సన్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమములో బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు శివరామకృష్ణ, స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ సరోజమ్మ, టీచర్లు గుణవతి, శ్వేత, నిహారిక వెంకటేశు, ప్రధాన కార్యదర్శి రవికుమార్, నాగరాజు, చల్లాపల్లి ఈశ్వర్, నరసింహులు, రామాంజినేయులు, సభ్యులు హనుమంతు, ధన, చిన్న అంజినప్ప, అంజినప్ప పాల్గొన్నారు.

ఇంకెప్పుడు మార్పు వస్తుందో..

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ముదిగుబ్బ మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు నెలలు అవుతున్న ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ మండలంలో గత వైసిపి అరాచక పాలనలో ఎవరితో అయితే పోరాడి అవమానం పాలై, కష్టాలు సమస్యలతో, ఎదురొడ్డి పోరాటం చేశామో, వారే ఇప్పుడు వివిధ పార్టీల ముసుగు ధరించి ఇతర పార్టీ పెద్దల పేర్లు చెప్పుకొని తెదేపా కార్యకర్తలను ఇబ్బంది పెట్టే వైసిపికి కొమ్ము కాస్తున్నారని పేర్కొన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఏ ఎన్నిక జరిగిన ఎంపీటీసీ జెడ్పీటీసీ సర్పంచుల ఎన్నిక అప్రజాస్వామికంగా, దౌర్జన్యంగా తెదేపా కార్యకర్తల ప్రాణాలతో చెలగాటమాడి, తెదేపా ఇతర పార్టీలు ఎన్నికలు బహిష్కరిస్తే, ఎన్నిక కాబడ్డ వైసిపి సర్పంచులు,ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, ఐదు సంవత్సరాలు దౌర్జన్యంగా అక్రమంగా దోచుకొని ప్రభుత్వ కార్యాలయాలను, ప్రభుత్వ భూములను ఆక్రమించి, టిడిపి కార్యకర్తలు పైన అనవసరంగా ఎస్సీ, ఎస్టీ అత్యాయత్నం కేసులు పెట్టి జైలకు పంపింపారన్నారు. ఈ వైసీపీ ప్రజాప్రతినిధులు ఎన్నికల ముందు రక్షణ కోసం చేరిన కొందరు, వారితో అందరూ కలిసి చట్టా పట్టాలు వేసుకుని గత ప్రభుత్వ అధికారాలను సాగిస్తున్నారు అన్నారు. ఈ ప్రజా ప్రతినిధులు అధికారికంగా ఎన్నికైన వారు కాదు వీళ్ళందరూ ఇతర పార్టీల మాటున వారి రక్షణ కోసం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టడాన్ని ఖండించారు. పార్టీ అధినాయకత్వం వైసిపి కోవర్టులు దూరం పెట్టాలన్నారు.

నిరుపేదలకు ఉచిత దుప్పట్లు పంపిణీ..

విశాలాంధ్ర, గుత్తి: పట్టణం గుత్తి కోట సంరక్షణ సమితి ఆధ్వర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా తికోట సంరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు విజయ భాస్కర్ స్వగృహం వద్ద గురువారం ఉదయం నిరుపేదలకు ఉచిత దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం సత్య సాయిబాబా సేవ ట్రస్ట్ సభ్యులు యం వి రమణ మాట్లాడుతూ సత్య సాయి బాబా అనగానే గుర్తొచ్చేది సేవ భావం నిరుపేదలకు సేవ చేయాలన్నదే సేవ చేయాలనేదని తెలిపారు. రైట్స్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు జోసఫ్ మాట్లాడుతూ తమ సేవా సంస్థలో దాదాపు 100 మంది చిన్న పిల్లలకు ఉచిత వసతిగృహం విద్యా దానాన్ని అందిస్తున్నానని తెలిపారు కార్యక్రమంలో స్వాతంత్ర సమరయోధులు సూర్యనారాయణ రెడ్డి, గుత్తి కోట సంరక్షణ సమితి ఉపాధ్యక్షుడు సుధాకర్ నాయుడు గుత్తి కోట సంరక్షణ సమితి యువజన నాయకులు జిలాన్,చిరంజీవి,హర్షద్, శివకుమార్, టీడీపీ నాయకులు భాస్కర్ స్వామి పాల్గొన్నారు

మూడు రోజుల్లో కూతురు పెళ్లి... తండ్రి గుండెపోటుతో మృతి

విశాలాంధ్ర బొమ్మనహాల్. మూడు రోజుల్లో బిడ్డ పెళ్లి వివాహ వేడుకకు అంత సిద్ధమవుతుండగా ఆమె తండ్రి గుండెపోటుతో మృతి చెందాడు బొమ్మనహాళ్ మండలం బొలనగుడ్డం గ్రామంలో గురువారం జరిగిన విషాద సంఘటన చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన పూరి రామాంజనేయులు (48) వ్యవసాయ పనులు చేసుకుంటూ ఉన్నాడు అతనికి భార్య ఆదెమ్మ, కూతురు ఐశ్వర్య, కుమారుడు అభిషేక్ ఉన్నారు. కూతురు ఐశ్వర్య ను అదే గ్రామానికి చెందిన వ్యక్తి తో వివాహం నిశ్చయించారు. మూడు రోజుల్లో వివాహం జరగాల్సింది ఇంతలోనే పూరి రామాంజనేయులు గుండె పోటుతో మరణించాడు . తండ్రి మృతి తో ఐశ్వర్య పెళ్లి అయిపోయింది. మృతుడు రామాంజనేయులు తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పనిచేశారు. రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం తెలియజేశారు. అంత్యక్రియల కోసం రూ. 25 వేలు నగదు ను అందించారు. మాజీ ఎంపీటీసీ గోపాల్, టీడీపీ నాయకులు వన్నూరుస్వామి, మల్లికార్జునలు పూలమాలవేసి నివాళులర్పించారు.

ఈతకి వెళ్లి విద్యార్థి మృతి..

మాల్యం గ్రామంలో విషాదం

విశాలాంధ్ర,: కనేకల్ కనేకల్ మండలం పరిధిలో గల మాల్యం గ్రామంలో విషాదకర సంఘటన జరిగినది. గ్రామంలో నివాసి మంగలి అమ్రేష్ కుమారుడైన ఎం.రవికుమార్ జడ్పీ హైస్కూల్‌లో ఏడవ తరగతి చదువుతున్నాడు. స్వాతంత్ర వేడుకలు ముగించుకొని సెలవు దినం కావడంతో, తన స్నేహితులతో కలిసి వేదవతి హగిరిలో వాహనాలు, ప్రజలు, నిత్యం ప్రయాణించే దారి పక్కల ఉన్న లోతైన గుంతలో ఫ్రెండ్స్‌తో కలసి ఈతకొడుతూ లోతైన గుంతలోకి పోవడం వలన ఊపిరాడక చనిపోయాడు. మృతుడు రవికుమాడ్ ఒకే కొడుకు కావడంతో తల్లిదండ్రుల బాధ వర్ణణాతీతంగా ఉంది.

ఉపాధ్యాయుడికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర, ఉరవకొండ: విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామంలో ఎస్‌జీటీ టీచరుగా పనిచేస్తున్న సత్య వరప్రసాద్ అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులకు కూడా డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న నిస్వార్థ స్వచ్ఛంద సంస్థ ఆయుర్ సభ్యులు కొంతమంది రూ,37,300 ఆర్థిక సహాయం అందించినట్లు నిస్వార్థ వ్యవస్థాపక అధ్యక్షులు తాటికొండ వెంకట్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కరోనా సమయం నుంచి ఉపాధ్యాయుడు సత్య వరప్రసాద్ తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్నాడని గత సంవత్సర కాలం నుంచి జీతం లేక వైద్య ఖర్చుల కోసం ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకొని తమ వంతు సహాయం అందించామని తెలిపారు.

ప్రజలకు మెరుగైన సేవలందించండి.

విశాలాంధ్ర,తాడిపత్రి: పట్టణంలోని పదవ వార్డు సచివాలయాన్ని గురువారం జనసేన నాయకులు, రాయలసీమ ఎలక్షన్ జోనల్ కమిటీ సభ్యుడు ఆటో ప్రసాద్, జనసేన పార్టీ మైనార్టీ నాయకుడు, జిల్లా కార్యనిర్వహణ కమిటీ సభ్యుడు అల్తాఫ్ సందర్శించారు. ఎంతోమంది స్వాతంత్ర్య ఉద్యమకారుల పోరాట ఫలితమే ప్రతి సంవత్సరం ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. సచివాలయ సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. అనంతరం సచివాలయ వీఆర్వోకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తాడిపత్రి ఎమ్మెల్యే జెసి. అశ్మిత్ రెడ్డి చిత్రపటాలను అందజేశారు.

ఉత్తమ వైద్యుడిగా సుధాకర్

విశాలాంధ్ర, పామిడి : పామిడి మండలం ఎద్దులపల్లి ప్రాథమిక ఆరోగ్య మెడికల్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న వి.సుధాకర్ ఉత్తమ వైద్యుడిగా అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, చేతుల మీదుగా కేంద్రంలోని స్వతంత్ర దినోత్సవం సందర్భంగా అవార్డు అందుకున్నారు. రోగుల పట్ల అంకిత భావంతో పనిచేసి ప్రజల మధ్యనే ఉంటూ వైద్య ఆరోగ్య సేవలను అందిస్తూ ఎంతో కృషి చేసిన డాక్టర్ కు ఏఎన్ఎం లు ఆశా వర్కర్లు అభినందన తెలిపారు.

దేశానికి స్వాతంత్రం ఊపిరి..

విశాలాంధ్ర-జేఎన్టీయూ ఏ: దేశానికి స్వాతంత్రం ఊపిరి లాంటిదని ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపల్ జయచంద్ర రెడ్డి పేర్కొన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను పాలిటెక్నికల్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. దేశ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర అత్యంత కీలకమైనదని.. అభివృద్ధిలో విద్యార్థులు కలిసికట్టుగా పాలుపంచుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులు వారసత్వాన్ని ప్రదర్శించే వివిధ సాంస్కృతి కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

విశాలాంధ్ర ,శింగనమల : నేటి బాలలే రేపటి భారత పౌరులని, విద్యార్థులు సన్మార్గంలో క్రమశిక్షణతో మెలగాలని శింగనమల కెనరా బ్యాంక్ మేనేజర్ రమేష్ కుమార్ పేర్కొన్నారు, స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కెనరా బ్యాంక్‌ఆధ్వర్యంలో జెడ్ పి హెచ్ స్కూల్ విద్యార్థులకు అంబేద్కర్ విద్యా జ్యోతి స్కాలర్షిప్‌లను ఐదు, ఆరు ఏడు తరగతి విద్యార్థులకు 2500 రూపాయలు చొప్పున 8, 9,10 తరగతి విద్యార్థులకు 5000 రూపాయలు చొప్పున చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది అసిస్టెంట్ మేనేజర్ ఎం రాజేష్, వనితారెడ్డి,మురళీకృష్ణ, ఫీల్డ్ ఆఫీసర్ రోజ్ అయిదా, హరి, వరుణ్, గంగాధర్, దివ్యశ్రీ, రవి, షబ్బీర్, పురుషోత్తం, జగదీష్, టిడిపి నాయకుడు మాసూల చంద్రమోహన్, జెడ్‌పిహెచ్ స్కూల్ సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

అందరి కృషితోనే స్వాతంత్ర్యం

విశాలాంధ్ర, కనేకల్ .. కనేకల్ మండలం కనేకల్ పట్టణం సిపిఐ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. సీపీఐ నాయ కులు మాట్లాడతుతూ తెల్ల దొరలను తరిమి కొట్టేందుకు మనమంతా ఒకే మాట ఒకే దేశం ఉండేలా పోరాడామన్నారు. 1947 సంవత్సరంలో స్వాతంత్రం సాధించుకోవడం జరిగింది. కమ్యూనిస్టులు మరి భారతీయులు మరి అన్ని మతాలతోనే భారతకు స్వాతంత్రం వచ్చిందన్నారు. సిపిఐ మండల కార్యదర్శి ఎం గౌస్ పీర్ మండల సహాయ కార్యదర్శి ముళ్ళ 1శర్మాస్వలి2 ఎస్ బషీర్ అహ్మద్ పట్టణ ఇంచార్జ్ జీఎం భాష? ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఎస్ ఖలీల్ సాబు. ఇన్సాఫ్ కమిటీ ఎగ్జిక్యూటి నెంబర్1 ఎస్ హెచ్ షఫీ 2 కాక్టి జిలాన్. ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ మండల కార్యదర్శి ఎస్.ఆబిదాబి సహాయ కార్యదర్శి ఎం.శర్మస్ బి.కోశాధికారి డి.హసీనా అధ్యక్షురాలు లలితరాంనగర్ శాఖ కార్యదర్శి పి.హసేన్ సహయ కార్యదర్శులు వితిప్పేస్వామి అనుమేష్ మాల్యం లక్ష్మన్న కనేకల్ పట్టణం మైనార్టీ నాయకులు నూర్ నిజాముద్దీన్ సైఫుల్ల మన్సూర్ దాదు రియాజ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

జేఎన్టీయూ ప్రిన్సిపల్‌గా పి.చెన్నారెడ్డి

విశాలాంధ్ర, జెఎన్‌టీయూఏ : జేఎన్టీయూ (అనంతపురం) ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్‌గా ఆచార్య పి.చెన్నా రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇంచార్జ్ వీసీ ఆచార్య సుదర్శన్‌రావు, రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణయ్య ఇచ్చిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి కళాశాల అభ్యున్నతకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం వీసీ, మాజీ ప్రిన్సిపల్ ఆచార్య సత్యనారాయణ పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో డిఆర్ రంగానాయక్, దుర్గాప్రసాద్, యూనివర్సిటీ డైరెక్టర్లు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాజ్యోతి స్కాలర్ షిప్‌లు పంపిణీ

విశాలాంధ్ర, అనంతపురం రూరల్: అనంతపురం రూరల్ మండలం చియ్యేడు గ్రామం కెనరా బ్యాంక్ ఎదుట 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను బ్యాంక్ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. జాతిపిత మహాత్మ గాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విద్యాజ్యోతి స్కాలర్షిప్ కింద చియ్యేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రతిభావంతులైన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు కెనరా బ్యాంకు సిబ్బంది స్కాలర్షిప్‌లు పంపిణీ చేశారు. 5వ పుష్పావతికి రూ. 3000, 6వ తరగతి సి.శైలజకు 3000, 7వ తరగతి యశస్వినికి రూ.3000, 8వ తరగతి టి.శ్రావణికి రూ.5000, 9వ తరగతి జి.ప్రియదర్శినికి రూ.5000, 10వ తరగతి ఎం.హరితకు రూ.5000 అందజేశారు.